
పేటలో నగరేశ్వరాలయంలో వైష్ణవీదేవిగా


నారాయణపేట శక్తిపీఠంలో


ధన్వాడలో లలితాదేవిగా అమ్మవారు


నారాయణపేట శక్తిపీఠంలో భక్తులకు అన్నదానం


నారాయణపేటలో సిద్ధిదాత్రి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు


మక్తల్‌లో

అమ్మవారి దర్శనం.. భక్తుల పరవశం

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శక్తిస్వరూపిణి దుర్గమ్మ ఆదివారం ఐదో రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట పట్టణంలోని అంబాభవాని ఆలయంలో స్కంధమాతగా, సింగారంలోని భవానిమాత లలిత త్రిపుర సుందరిదేవిగా, నగరేశ్వర స్వామి ఆలయంలో లలితాదేవి అలంకరణలో, కోటకొండ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైష్ణవీదేవిగా, అశోక్‌నగర్ మాలలాంభిక ఆలయంలో శ్రీసిద్ధిధాత్రిగా దర్శనమిచ్చారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయంలోని వైష్ణవిమాత, శక్తిపీఠం, మహంకాళి, లోకాయపల్లి లక్ష్మమ్మ ప్రత్యేక అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

■ మక్తల్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారు కాత్యాయిని అలంకరణలో భక్తులకు దర్శమిచ్చారు. ఈ మేరకు.. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితర భక్తులు పాల్గొన్నారు.

■ ఊట్కూరు మండలంలోని బిజ్వార్‌లో అంబత్రయక్షేత్రంలో ఆదివారం అమ్మవారు కూశ్మాండదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిత్యపరాశ్రీ స్వామీజి ఆధ్వర్యంలో లక్ష తులసి దళార్చన, శతచండీహోమం, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.


బిజ్వార్‌లో కూశ్మాండదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

■ ధన్వాడలో మారుతీనగర్ కాలనీలోని మండల వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను లలిత త్రిపుర సుందరిదేవిగా అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

■ మరికల్ మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారు ఆదివారం భక్తులకు లలితా త్రిపుర సుందరిదేవి అవతరంలో దర్శనిమిచ్చారు. ఈ మేరకు.. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. నాగరాజు, హరీష్, భీమాచారి, కృష్ణయ్య, లక్ష్మినరసింహచారి, సూర్యప్రకాష్, వీరేష్‌చారి, పాల్గొన్నారు.


ధన్వాడలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు


మరికల్‌లో పూజలు అందుకుంటున్న అమ్మవారు


పేటలో లలితాత్రిపుర సుందరి దేవిగా

క్లుప్తంగా

విద్యుదాఘాతంతో గెదే మృతి

కోస్గి: విద్యుదాఘాతంతో ఓ గెదే మృతి చెందిన సంఘటన పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మల్లేష్‌కు చెందిన గెదేమేస్తున్న క్రమంలో సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. కాగా ప్రమాదకరంగా మారిన ఈ ట్రాన్స్‌ఫార్మర్ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం కాలనీవాసులు వాపోతున్నారు. బాధిత రైతను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక


తారేష్

మాగనూర్: మండలంలోని కొత్తపల్లికి చెందిన తారేష్ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు గాను నారాయణపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో తారేష్ 60మీటర్‌లో రన్నింగ్, లాంగ్ జంప్‌పోటీలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. ఈ నెల 7, 8వ తేదీలో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

కోయిల్‌సాగర్ ఆయకట్టు కళకళ

మరికల్: కోయిల్‌సాగర్ ఆయకట్టు కిందసాగు చేసిన పచ్చని పంటలు పొలాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కోయిల్‌సాగర్ కుడి కాల్వ కింద మరికల్, ధన్వాడ మండలాల్లో దాదాపు 8500 ఎకరాల్లో వరిపంటను రైతులు సాగుచేశారు. కను చూపుమేర పచ్చని పంటపొలాలు కనువిందు చేస్తున్నాయి. ఈ సారి అధిక వర్షాలు కురువడంతో రైతులు ప్రాజెక్టు కింద రికార్డు స్థాయిలో వరి సాగుచేశారు. కోయిల్‌సాగర్ కుడి, ఎడమ కాల్వల కింద 12వేల ఎకరాలు ఉండగా కుడికాల్వ కిందనే 8500ఎకరాలకు పైగా సాగుచేశారు.



కంప్యూటర్ పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవాలి

ఊట్కూరు: విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని తాజ్‌దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ సలీంనవాబ్ అన్నారు. ఆదివారం మండలంలోని సొసైటీ ఆధ్వర్యంలో మూడునెలలపాటు పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించారు. కంప్యూటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికేట్‌లను అందించారు. ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులను గుర్తించి వారికి శిక్షణ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు కాశింహుస్సేన్, జిల్లా కార్యదర్శి మహమ్మద్‌గౌస్, సైయ్యద్‌ఖలీల్ అహ్మద్, ఇబ్రహీంసాప్, హుస్నాబాద్‌పాషా, మగ్బూల్, మహమ్మద్‌కాలీక్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్‌లు అందిస్తున్న నిర్వాహకులు

సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతు



నారాయణపేట రూరల్: మండలంలోని ఊటకుంట తండా నుంచి కోటకొండకు వెళ్లేదారి గుంతలమయంగా తయారై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులతోపాటు పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలనే సంకల్పంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ సీతమ్మ భర్త వెంకట్‌నాయక్ తన సొంత డబ్బులను వెచ్చించి ట్రాక్టర్లతో మట్టి వేయించారు. దీంతో తండా ప్రజలు ఆయనను అభినందించారు.

ప్రాజెక్టు రహదారిపై ఆంక్షలు విధించాలి

అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన రహదారి భారీ వాహనాల రాకపోకల వల్ల దెబ్బతింటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాతో పాటు పక్క రాష్ట్ర మైన కర్ణాటకలోని రాయచూర్, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రాజెక్టు రహదారి ఉపయోగపడుతోంది. అంతర్రాష్ట్ర రాకపోకలు అందిస్తున్న ఈ రహదారిపై సిమెంట్ పెచ్చులూడుతోంది. భారీ వాహనంతో పాటు లారీలలో, వ్యాగన్‌లు ఇసుకతో నిత్యం రవాణా చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాతో పాటు భారీ వాహనాల రాకపోకలపై అంక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు.


జూరాల ప్రాజెక్టు పై దెబ్బతిన్న రహదారి

నేడు జీవవైవిధ్య సదస్సు

ఆత్మకూర్: మండలంలోని గ్రామాల్లో సోమవారం జీవవైవిధ్య సదస్సులు నిర్వహించనున్నట్లు ఎంపీఓ శ్రీరాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు గుంటిపల్లి, 9 గంటలకు మేడేపల్లి, 9:30 గంటలకు మోట్లంపల్లి, 10 గంటలకు దేవరపల్లి, 10:30 గంటలకు తిప్డంపల్లి, 11:15 గంటలకు జూరాల గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డ్ అధికారులు సదస్సుల్లో పాల్గొంటారని వివరించారు.

అధ్వానంగా రహదారులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


బీటీకి నోచుకుని అమ్మపల్లి రోడ్డు


గుంతలమయంగా మారిన మట్టి రోడ్డు

మాగనూర్: మండల పరిధిలోని పలు గ్రామాల లింక్‌రోడ్లు అధ్వానంగా తయారైంది. దీంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో ఉన్న రోడ్లన్నీ బీటీకి నోచుకోక దశాబ్దం కిందట వేసిన రోడ్డు కంకర రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. మండల కేంద్రం నుంచి దాదాపుగా ఒబ్లాపుర్, నేరడగందొడ్డి, బైరంపల్లి, పెగడబండ, అచ్చంపేట, అమ్మపల్లి, పర్మన్‌దొడ్డి, గజ్జరందొడ్డి, పుంజనూర్ గ్రామాల బీటీరోడ్డుకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

నిత్యం నరక ప్రయాణం



అచ్చంపేట నుంచి మండల కేంద్రానికి చేరుకోవడానికి బురద రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలి.

- నర్సింహారెడ్డి, పెగడబండ గ్రామస్తుడు

ప్రతిపాదనలు పంపించాం..

మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్డుకు ప్రతిపాదనలు పంపించాం. ఈ మధ్యలోనే మండంలోని గురువలింగంపల్లి, తళంకేరి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాం. నిధులు మంజూరైన వెంటనే ఆయా గ్రామాలకు బీటీరోడ్డు పనులు ప్రారంభిస్తాం.

- మారుతి, పంచాయతీరాజ్, ఏఈ

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ధన్వాడ: మండల కేంద్రంలోని అప్పజినగర్ క్రీడా మైదానంలో ప్రీమియర్ లీగ్–02 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ క్రీడలో వ్యక్తిగత వికాసంతోపాటు ఉన్నతస్థాయిలో స్థిరపడడానికి కూడా ఉపయోగ పడుతుందన్నారు. క్రీడలో రాణించి పుట్టిన గ్రామానికి దేశానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాంచంద్రయ్య, ఉదయభాను, కిసాన్ మోర్చారాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, సురేందర్, మల్లయ్య, శ్రీనివాసులు, నరహరి, మాదవరెడ్డి, రఘు, చక్రి, రవి, కురుమూర్తి పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

మాగనూర్: గ్రామాల్లో వలసలను నివారించి కూలీలకు స్థానికంగానే పనులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తుందని ఎస్ఆర్పీ మహేష్ అన్నారు. అందులో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల పరిధిలో జరిగిన ఉపాధిహామీ పనులను వారు పరిశీలించారు. ఈ పథకంలో జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతి వ్యక్తికి ఏడాదిలో వందరోజుల పాటు పని కల్పిస్తారని తెలిపారు. ఈ పథకంలో చేపట్టే పనులు, కూలీలకు చేసే చెల్లింపులు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం ఉపాధి పనులపై ప్రతి ఏడాది సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఎన్ని పనులు చేపట్టారో వాటిని క్షేత్రస్థాయిలో తనిఖీ బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. డీఆర్పీలు బలరాజు, ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేయాలి

ఆత్మకూర్: బీజేపీ సభ్యత్వాలు తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మనోహర్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌లు తెలిపారు. ఆదివారం ఆత్మకూర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అశోక్, భూపాల్, సురేష్, బోరెల్లి రాము, అశోక్‌నంద, తదితరులు ఉన్నారు.


సభ్యత్వం నమోదు చేయిస్తున్న నాయకులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మద్దూరు: చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని నిడ్జింత మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిడ్జింత ఉన్నత పాఠశాల ఆవరణలో గుండుమాల్, నిడ్జింత గ్రామాల విద్యార్థులకు ఏకే వాలీబాల్ అకాడమీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడలు ఆడడంతో పోటీతత్వంతో పాటు, పోరాడే తత్వం అలవడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీలు కతలప్ప, ఖదీర్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మదన్‌మోహన్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి ఆదివారం స్థానిక తెలంగాణచౌరస్తాలోని పీఆర్‌టీయూ భవనంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం పటిష్టానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, అందరికీ అండగా ఉంటామన్నారు. అనంతరం కొత్తగా నియమితులైన ఎంఈఓలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, గట్టు వెంకట్‌రెడ్డి, గోపాల్‌నాయక్, గోపాల్‌గౌడ్, నాయకులు రఘురాంరెడ్డి, రాజశేఖర్‌గౌడ్, సురేష్‌రెడ్డి, అఖ్తర్‌అహ్మద్, జయప్రద, అశ్విని చంద్రశేఖర్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓలను సన్మానించిన నాయకులు

ఘనంగా బతుకమ్మ సంబరాలు


నారాయణపేట శాతవాహన కాలనీలో బతుకమ్మలతో మహిళలు

నారాయణపేట రూరల్: బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో అంటూ పాటలు పాడి, ఆటలు ఆడుతూ సంబరాన్ని అంబరానికి అంటించారు. ఒక పక్క కోలాటాలు, మరోపక్క దాండియా ఆటలతో బతుకమ్మ పాటలతో చిన్నారులు, మహిళలు, యువతులు కలిసి చిందేశారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఆదివారం పట్టణంలోని ఐదోరోజు వివిధకాలనీలకు చెందిన మహిళలు బతుకమ్మ పాటలతో చిన్నారులు, మహిళలు కలిసి చిందేశారు. అనంతరం కొండారెడ్డి పల్లి చెరువులో నిమజ్జనం చేశారు.


బైరంకొండలో..

ఉద్యమ కేసులు తొలగించాలి

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు చేసిన పోరాటం, త్యాగం మరువలేనిదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో–ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగులపై నమోదైన కేసులు గత ప్రభుత్వం పదేళ్లలో తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఆ కేసులకు సంబంధించిన నోటీసులు రావడంతో భయాందోళనకు గురవుతున్నారని వివరించారు. వారికి ఊరట కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కేసులను ఎత్తివేసి ఉద్యోగులకు స్వేచ్ఛ కల్పించాలని కోరారు.

కూలిన డ్రైయినేజీ

ఆత్మకూర్: పట్టణంలోని బీసీ కాలనీలో డ్రైయినేజీ కూలిపోవడంతో దుర్గంధం భరించలేకపోతున్నామని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీవెనమ్మ ఇంటిముందు రెండేళ్ల క్రితం నిర్మించిన సీసీ డ్రైయినేజీ కూలిపోయి నెలరోజులు అవుతున్నా పాలకమండలి సభ్యులు, పురపాలిక అధికారులు పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి డ్రైయినేజీ నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.


బీసీకాలనీలో కూలిపోయిన డ్రైయినేజీ

మహిళ కడుపులో కణతి తొలగింపు

కోస్గి: కడుపు ఉబ్బిపోయి నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చిన ఓ మహిళ కడుపులో ఆరుకిలోల కణతి గుర్తించిన వైద్యులు ఆపరేషన్ చేసి మహిళను కాపాడారు. స్థానిక బాలాజీ నర్సింగ్ హోంలో ఆదివారం సర్జన్ డాక్టర్ రంజిత్, గైనిక్ వైద్యురాలు డాక్టర్ స్వేతా, మత్తువైద్యుడు సాకేత్, అసిస్టెంట్ శకుంతల ఆపరేషన్‌ను విజయవంతం చేసి మహిళ కడుపులోంచి కణతి తొలగించారు. వివరాలు.. మున్సిపల్ పరిధిలోని మాసాయపల్లికి చెందిన 48 సంవత్సరాల బుగ్గమ్మ గతకొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండేది. కడుపు ఉబ్బిపోయి నొప్పి తీవ్రం కావడంతో ఆదివారం స్థానిక బాలాజీ నర్సింగ్‌లో వైద్యంకోసం వచ్చింది. వైద్యులు స్కానింగ్ తీసి కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల సమేతం మేరకు ఆపరేషన్ చేసి 6 కిలోల బరువు ఉన్న కణతి తొలగించారు. బాధిత మహిళ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.